

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 169 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 20, మే 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# తెలంగాణలో భగభగ

**47 డిగ్రీలకు చేరనున్న ఎండలు, పలు జిల్లాలకు రెడ్ అలర్ట్**

**గురువారం నుంచి మరింత పెరగనున్న ఎండల తీవ్రత**

**పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ**

**రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 47 డిగ్రీలకు చేరే అవకాశం**

**మంగళవారం వడదెబ్బకు రాష్ట్రవ్యాప్తంగా నలుగురి మృతి**

**19 జిల్లాల్లో 44 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ అగ్నిగుండంలా మారుతోంది. రాష్ట్రంలో ఎండల తీవ్రత ప్రమాదకర స్థాయికి చేరింది. గురువారం నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరిగి 47 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మంగళవారం వడదెబ్బ కారణంగా రాష్ట్రంలో నలుగురు మృతి చెందడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మంగళవారం రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏకంగా 19 జిల్లాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఎండ తీవ్రతకు నిదర్శనంగా నిలుస్తోంది. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలాపూర్‌లో అత్యధికంగా 45.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. నల్గొండ, నిర్మల్, సిద్దిపేట, మంచిర్యాల, పెద్దపల్లి, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, సిరిసిల్ల, ఆసిఫాబాద్ జిల్లాల్లో అనేకచోట్ల 45 డిగ్రీల మార్కును దాటింది. హన్మకొండ, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి వంటి జిల్లాల్లో 44-45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. హైదరాబాద్ నగరంలోనూ ఎండ తీవ్రత 43 డిగ్రీలకు చేరింది. రానున్న రెండు రోజులు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, వరంగల్, జనగామ, భూపాలపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45-47 డిగ్రీల మధ్య నమోదవుతాయని, ప్రజలు మధ్యాహ్నం వేళ ఇళ్లకే పరిమితం కావాలని సూచించింది. మరోవైపు నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లో మంగళవారం 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవడంతో అక్కడ కూడా రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఎండల తీవ్రతకు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి.















# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా






సంపుటి - 07 | సంచిక 169 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 20, మే 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



# పదవుల కోసం.. పాకులాట !

- మంత్రి పదవుల మార్పు తప్పదా !
- సీఎం రేవంత్ సర్కార్‌కు తలనొప్పిగా మారిన సీనియర్ మంత్రులు
- సీఎం టార్గెట్స్‌ను అందుకోలేకపోతున్న మంత్రులు
- సొంత నిర్ణయాలతో ప్రజలను ఆగం చేస్తున్నారు.
- ప్రత్యమ్నాయ మార్గం యోచనలో సీఎం రేవంత్ రెడ్డి!.
- ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్న మంత్రులకు ఉద్వాసన తప్పదా.!
- కొత్త మంత్రి పదవుల కోసం ఆశావాహకుల్లో మొదలైన ఉబలాటం.
- పార్టీకి నష్టం చేకూరుస్తున్న సీనియర్ నేతలు.
- ప్రతిపక్షాల విమర్శలకు పదునెక్కు పెట్టలేని కాంగ్రెస్ నేతలు.
- ప్రభుత్వంపై గురి చూసి టార్గెట్ చేస్తున్న ప్రతిపక్షాలు.
- డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

తెలంగాణ రాష్ట్రంలో మంత్రి పదవుల ఆశావాహక దృక్పథం మళ్లీ తెరమీదకి వచ్చిందని డాక్టర్ బరిగెల శివ అన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల కోసం పనిచేయగల సమర్థవంతమైన నాయకుల కోసం సీఎం రేవంత్ రెడ్డి జల్లెడ పడుతున్నట్లుగా విశ్వాసనీయ సమాచారం అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రెండు మంత్రి పదవుల కోసం పోటా పోటీ మంతనాలతో పాటు పోటా పోటీ ప్రయత్నాలు సాగుతుండగా తెలంగాణ రాష్ట్రంలో మంత్రి పదవుల విషయమై ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు పూర్తి బాధ్యత సీఎం రేవంత్ రెడ్డికి అప్పగించినట్లు విశ్వాసనీయ సమాచారం అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డిపై ఏఐసిసి ప్రధాన నాయకుడు రాహుల్ గాంధీ తో పాటు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,సోనియాగాంధీతో పాటు ఇతర సీనియర్ నాయకులు అందరూ తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఉంటుండగా ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై పరిపాలన విధానంలో భిన్నాభిప్రాయాలతో కూడిన విమర్శలు వస్తుండగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీల అమలును ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలుపరచకపోవడం దానితోపాటు తెలంగాణ రాష్ట్రంలో నిధుల కొరత ఏర్పడిందని ఆర్థిక లావాదేవీల విషయంలో తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు అయిందని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు తెలియజేస్తుండగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మంత్రి పదవులలో కొనసాగుతున్న మంత్రులు కొంతమంది రాష్ట్ర ప్రభుత్వానికి తలనొప్పిగా మారారని తెలంగాణ

- మిగతా 2లో..

## తెలంగాణ నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

ప్రభుత్వ ఉద్యోగాల వయోపరిమితి పెంపు


34 నుంచి 44 ఏళ్లకు పెంపు

నిరుద్యోగుల వినతుల మేరకు ఉత్తర్వులు

ఏడాది పాటు వచ్చే అన్ని నోటిఫికేషన్లకు వర్తింపు

నియామకాల ఆలస్యం వల్ల నష్టపోయిన అభ్యర్థులకు లబ్ధి

యూనిఫాం సర్వీసుల ఉద్యోగాలకు పెంపు వర్తించదు



6

## నిజామాబాద్ జిల్లాకు రేవంత్ రెడ్డి పంగనామాలు పెట్టారు: ధర్మపురి అర్వింద్

**మహేశ్ గౌడ్‌ను అణగదొక్కాలనేది రేవంత్ కుట్ర అన్న అర్వింద్**

**అందుకే నిజామాబాద్ జిల్లాను పట్టించుకోవడం లేదని ఆరోపణ**

**కోమటిరెడ్డిని సీఎం చేయాలన్న అర్వింద్**

నిజామాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాను పూర్తిగా విస్మరించి ప్రజలకు 'పంగనామాలు' పెట్టారని మండిపడ్డారు. ముఖ్యంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను రాజకీయంగా అణగదొక్కాలనే కుట్రతోనే, ఆయన సొంత జిల్లా అయిన నిజామాబాద్‌కు రేవంత్ రెడ్డి మొండిచేయి చూపించారని ఆరోపించారు. జిల్లాకు ఇంత అన్యాయం జరుగుతుంటే మహేష్ కుమార్ గౌడ్ ఇంకా ఏ ముఖం పెట్టుకుని ఇక్కడ తిరుగుతున్నారంటూ అరవింద్ ఘాటుగా ప్రశ్నించారు. నిజామాబాద్ నగరానికి ఔటర్ రింగ్ రోడ్ ఇస్తామని నాడు హామీ ఇచ్చి, నేడు ఆ ఊసే ఎత్తకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, దీనికి ప్రజలే త్వరలోనే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నిజామాబాద్ నగరంలో మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ పనుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అర్వింద్ విమర్శించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం రూ. 162 కోట్లు అవసరం కాగా, ప్రభుత్వం కేవలం రూ. 10 కోట్లు మాత్రమే కేటాయించిందని, కనీసం 25 శాతం పనులు కూడా పూర్తి కాలేదని వివరించారు.



## ఏసీబీ వలకు జలమండలి అవినీతి తిమింగలం..

6


## తెలంగాణ నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

ప్రభుత్వ ఉద్యోగాల వయోపరిమితి పెంపు

34 నుంచి 44 ఏళ్లకు పెంపు

నిరుద్యోగుల వినతుల మేరకు ఉత్తర్వులు

ఏడాది పాటు వచ్చే అన్ని నోటిఫికేషన్లకు వర్తింపు

నియామకాల ఆలస్యం వల్ల నష్టపోయిన అభ్యర్థులకు లబ్ధి

యూనిఫాం సర్వీసుల ఉద్యోగాలకు పెంపు వర్తించదు


6



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV

# యజమాని ఇంట్లోనే చోరీ చేసిన పని మనిషి అరెస్ట్

ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్




**హనుమకొండ జిల్లా / హాసన్ పర్తి, 19 మే 2026 (జై భీమ్ న్యూస్)**

హాసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో యజమాని ఇంట్లోనే బంగారు మంగళసూత్రం చోరీ చేసిన పని మనిషిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. హాసన్ పర్తి గ్రామానికి చెందిన గుండమీది కోటేశ్వరరావు (రిటైర్డ్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్) ఇంట్లో కందుకూరి అశోక్ అనే వ్యక్తి గతంలో పని చేసేవాడు. అతని చెడు అలవాట్లు గమనించిన యజమాని కొంతకాలం క్రితం పనిలో నుంచి తొలగించారు. అనంతరం అశోక్ ప్రాధేయపడడంతో కోటేశ్వరరావు అతనికి మామునూరు వెటర్నరీ కళాశాలలో ఉద్యోగం ఇప్పించారు. అయితే సాయంత్రం వేళల్లో కోటేశ్వరరావు ఇంటికి వచ్చి చిన్న చిన్న పనులు చేస్తూ సహాయం చేసేవాడు. ఈ క్రమంలో కోటేశ్వరరావు తల్లి మంగళసూత్రం తెగిపోవడంతో దానిని దిండుకింద పెట్టుకున్న విషయం తెలుసుకున్న అశోక్, ఆమె నిద్రిస్తున్న సమయంలో మంగళసూత్రాన్ని అపహరించినట్లు తెలిసింది. దొంగిలించిన బంగారాన్ని ఓ ప్రైవేట్ గోల్డ్ కంపెనీలో విక్రయించి వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తూ కొత్త మొబైల్ ఫోన్ కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనుమానం రావడంతో కోటేశ్వరరావు ఫిర్యాదు చేయగా, హాసన్ పర్తి పోలీసులు విచారణ చేపట్టారు. విచారణలో అశోక్ తన నేరాన్ని ఒప్పుకోవడంతో అతడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.

# ఆర్ టి సి ఉద్యోగుల న్యాయమైన వేతనాలను సవరించి, సమ్మె కారణంగా సామాన్యుడికి కలిగే కష్టాలను, నష్టాలను నివారించండి

ప్రభుత్వానికి ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**




రాష్ట్రంలోని లక్షకు పైగా రవాణా ఉద్యోగుల వేతనాలను సవరించి, 2024 నుండి వారి కనీస వేతనాలను 25శాతం పెంచాలన్న న్యాయమైన డిమాండ్‌ను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, తద్వారా రేపటి నుండి ప్రారంభమయ్యే సమ్మె కారణంగా సామాన్యుడికి కలిగే కష్టాలను, నష్టాలను నివారించాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. ఈ విషయంపై పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జగదీష్ వి. సదామ్ మాట్లాడుతూ, "రాష్ట్రంలోని రవాణా ఉద్యోగులు ప్రతిరోజూ కోట్లాది మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడే ముఖ్యమైన పనులను అత్యంత శ్రద్ధతో నిర్వర్తిస్తున్నారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలన్న వారి చిరకాల డిమాండ్ ఇంకా నెరవేరలేదు. ప్రభుత్వాలు ఈ రవాణా ఉద్యోగులను బానిసల్లా చూడటం దురదృష్టకరం. వారికి చెల్లిస్తున్న అతి తక్కువ జీతం వాస్తవానికి రాజ్యాంగ ప్రాథమిక హక్కులకు విరుద్ధం. పంజాబ్, ఢిల్లీ రాష్ట్రాల్లోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాలు రవాణా ఉద్యోగులకు అందాల్సిన అన్ని ప్రయోజనాలను ఇప్పటికే అమలు చేశాయి. మన రాష్ట్రంలో ఇది ఎందుకు సాధ్యం కావడం లేదు? ముఖ్యమంత్రి వెంటనే తన సాధన సమావేశాన్ని కుదించి, రవాణా ఉద్యోగుల సంఘాలతో నేరుగా చర్చించాలి. ఎలాంటి బేరసారాలు లేకుండా వారి చిరకాల డిమాండ్‌ను నెరవేర్చాలి." అని అన్నారు. "గత సమ్మెలో, వేలాది మంది ఉద్యోగులు ఈఎస్ఎంఏ (ఇస్మా) చట్టానికి గురై వారి జీవితాలు నాశనమయ్యాయి. ఈసారి కూడా, ప్రభుత్వం అటువంటి ప్రయత్నాలు ఆశ్రయించకూడదు మరియు తమపై ఆధారపడిన లక్షలాది మంది పేద ఉద్యోగుల, వారి కుటుంబాల ప్రాణాలను కాపాడాలి. ఇటువంటి సమ్మెల సమయంలో ప్రైవేట్ డ్రైవర్లను నియమించి, లక్షలాది మంది ప్రయాణికుల ప్రాణాలను ప్రమాదంలో పెట్టడం కూడా సరికాదు. ఎన్నో ఏళ్లుగా జరిగిన రాజీ చర్చల నుండి చేతులు దులుపుకునే దురలవాటును కార్మిక కమిషనర్ ఒక్కరే విడనాడాలి. ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకుని, సమ్మె కారణంగా కోట్లాది మంది సామాన్య ప్రజలకు కలిగే కష్టాలను, నష్టాలను నివారించాలి," అని జగదీష్ వి. సదాం డిమాండ్ చేశారు.

# కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**హన్మకొండ, 19 మే 2026 (జై భీమ్ న్యూస్)**




2026-27 విద్యా సంవత్సరానికి గాను వరంగల్ జిల్లాలోని కార్పొరేట్ ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారులు నిర్మల తెలిపారు. పదో తరగతిలో 7.0 జీపీఏ పైగా సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, వికలాంగ విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులు సీజీజీ ఆన్‌లైన్ ఆటోమేటిక్ సిస్టమ్ ద్వారా స్వీకరించబడతాయని, ఆసక్తి గల విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ www.telanganaepass.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ జూన్ 5, 2026గా నిర్ణయించారు. దరఖాస్తుతో పాటు కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఎస్ఎస్‌సీ మెమో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, వికలాంగ ధృవీకరణ పత్రం (వికలాంగులకు మాత్రమే), పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తదితర పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

# "పదవుల "కోసం" "పాకులాట

మొదటి పేజీ తరువాయి

ప్రజలు ఇప్పటికే పలు సందర్భాల్లో వాళ్లపై తీవ్రమైన అక్కాసును వెల్లగకుతున్న తీరు గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేకత కూడా పెట్టుకున్న ఇద్దరు మంత్రులను పక్కనపెట్టి కొత్త మంత్రులకు అవకాశం కల్పించనున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల్లో తీవ్రమైన చర్చ సాగుతున్నట్లు తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అనుకోని విధంగా ఒకవేళ మంత్రి పదవులను మార్చాల్సి వస్తే ప్రత్యామ్నాయ మార్గంగా ఎవరికి అవకాశం కల్పిస్తే బాగుంటుందని ఆలోచిస్తున్న సందర్భంలో సీఎం తీవ్రమైన కసరత్తును చేస్తున్నట్లుగా ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తున్నప్పటికిని రేవంత్ సర్కారు ప్రజల కోసం తీవ్రమైన కష్టపడుతుందని గత ప్రభుత్వం కన్నా మెరుగైన సేవను అందిస్తున్నామని ఇప్పటికే రాష్ట్రమంతా జోరుగా ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి పాలనలో భాగంగా 100 రోజుల కార్యక్రమాలను చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆలోచన మేరకు పనిచేస్తున్నామని పలు విధాలుగా ఆదుకుంటూ ప్రచారంలో ముందుకు సాగుతుండగా ఉన్న పాటుగా మంత్రి పదవులను మార్చాలనే ఆలోచన కలగడం కాంగ్రెస్ వర్గాల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తుందన్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖను ఒక రకమైన జోరు మీదికి తీసుకురావడానికి పర్ఫెక్ట్ పోలీస్ భాసును రాష్ట్ర డిజిపిగా సీవి ఆనంద్ ఐపీఎస్ ను నియమించి సీఎం రేవంత్ రెడ్డి పూర్తి సఫలీకృతులు అయ్యారని తెలంగాణ ప్రజలు అభినందిస్తున్న సందర్భాల్లో రాష్ట్ర పోలీస్ బాస్ పోలీస్ శాఖను పటిష్టం చేసే క్రమంలో అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయాన్ని తెలంగాణ ప్రజలు స్వాగతిస్తుండగా చాలా చోట్ల ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు సామాన్యులపై ఉక్కు పాదం మోపుతూ అసాంఘిక శక్తులు రాజకీయ అండతో ప్రభుత్వ అండతో ఉంటుండగా వాళ్లను ముట్టుకోకుండా సాధారణ ప్రజలను గతంలో అక్రమ కేసుల్లో ఇరికించి రౌడీషీట్స్ నమోదు చేసి రోడ్లపై నడిపిస్తూ సామాన్యులను వేధిస్తున్నారని అసలు అసాంఘిక శక్తులను అసలు అక్రమ రాజకీయ నాయకులను శిక్షించాల్సిన పోలీస్ అధికారులు సామాన్యులను రోడ్డుపై నడిపిస్తూ బాండోవర్స్ పేరుమీద సామాన్యులపై వాళ్ల ప్రతాపం చూపిస్తూ పోలీస్ శాఖ విధులను తప్పుదోవ పట్టిస్తున్నారని తీవ్రంగా దుయ్యపద్దారు. రాష్ట్రవ్యాప్తంగా అసలు నేరచరిత్ర కలిగిన సంఘవిద్రోహశక్తులను వదిలేసి సామాన్యులపై ప్రతాపం చూపడం పోలీస్ శాఖకు మరో రకమైన మచ్చ లాంటిదని రాష్ట్ర పోలీస్ బాస్ దాన్ని కూడా మదిలో ఉంచుకోవాలని పేర్కొన్నారు.

**మంత్రి పదవులపై బోలెడు ఆశలు..**

రాష్ట్ర మంత్రివర్గంలో చోటు సంపాదించుకోవడం కోసం పలువురు రాజకీయ నేతలు ఇప్పటికే తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నారని ఎలాగైనా మంత్రి పదవి దక్కించుకొని రాష్ట్ర ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకునే విధంగా సేవలు చేయాలని కుతూహలంగా ఉన్నట్లుగా కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రయత్నాలు తెలుపుతున్నాయన్నారు. మంత్రి పదవులు ఎవరిని వరిస్తాయో ఆసక్తిగా చూడాలన్నట్లుగా రాష్ట్ర రాజకీయ పార్టీల వర్గాల్లో తీవ్రమైన ఆసక్తి నెలకొందన్నారు. ప్రజాసేవ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న నాయకుల్లో ప్రధమ ద్వితీయ స్థానాల్లో ఉన్న నాయకులకు మాత్రమే అవకాశం కల్పించబోతున్నట్లుగా సీఎం సన్నిహిత వర్గాలు చర్చించుకుంటున్నారు. కులాలతో సంబంధం లేకుండా పలుకుబడితో సంబంధం లేకుండా పైరవీలతో సంబంధం లేకుండా రాజకీయపరంగా నియోజకవర్గాలపరంగా ప్రజాసేవ కట్టుబడి ప్రజలను మెప్పిస్తూ 90 శాతం ప్రజలతో శభాష్ అనిపించుకునే విధంగా సేవలందిస్తున్న నేతలకు మాత్రమే కొత్త మంత్రి పదవిలో చోటు దక్కే అవకాశం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పరిష్కార మార్గాలను చూపిస్తున్న నేతలకు తప్పకుండా సముచిత న్యాయం దక్కుతుందని ఆలోచనతో కొంతమంది నేతలు మంత్రి పదవుల కోసం ఆశపడకుండా ప్రజాసేవను నిరంతర ప్రక్రియగా ఉదయం లేచినది మొదలుకొని రాత్రి జాముల వరకు ప్రజలతో మమేకమవుతూ సేవలు చేసుకుంటూ పోతున్నారన్నారు. మరి కొంతమంది నేతలు వాళ్ళ రాజకీయ భవిష్యత్తును పరీక్షించుకోవడం కోసం మంత్రి పదవి దక్కేవరకు పైరవీలను వదిలేట్లుగా లేరని వాళ్లకే దక్కుతుందని ధీమాతో ఉన్నట్లుగా కూడా తెలుస్తుందన్నారు. పాత మంత్రులలో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రత్యక్షంగానో పరోక్షంగానో పాటిస్తున్న నేతలపై కాంగ్రెస్ హై కమాండ్ తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్రుగా ఉన్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో తీవ్రమైన చర్చ సాగుతుందన్నారు. గ్రామస్థాయి నుండి మొదలుకొని పట్టణ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాల్సిన నాయకులందరూ కేవలం సచివాలయం చుట్టూ రాజకీయ పైరవీలు చేస్తూ తిరుగుతున్నారని తెలంగాణ ప్రజలు అలాంటి నేతలపై తీవ్రమైన విమర్శలు గుప్పిస్తున్నారని విమర్శించారు. అధికార పదవులు అడ్డం పెట్టుకొని అడ్డగోలు రాజకీయ పైరవీలు చేసుకుంటున్న నేతలపై రాష్ట్ర పోలీస్ శాఖ తీవ్రమైన ఆధారాలను ఇప్పటికే సేకరించి పెట్టిందని గుర్తు చేశారు. భూముల కబ్జాలు మొదలుకొని కాంట్రాక్టు వ్యాపారాలు మొదలుకొని అక్రమ వ్యాపారాలు మొదలుకొని అత్యంత సంపన్నుల సంఖ్యలో చేరిపోవాలనే భ్రమల్లో రాజకీయ నేతలు మంత్రులు ఉంటున్నట్లుగా తెలంగాణ ప్రజలు తీవ్రమైన విమర్శలు చేస్తున్నారని తెలిపారు. తీవ్రంగా పరిగణించాల్సిన విషయం ఏమిటంటే కొంతమంది సీనియర్ కాంగ్రెస్ నేతలు మంత్రిపదవులలో కొనసాగుతూ సీఎం మాటనే దిక్కరించే స్థాయికి చేరిపోయారని అలాంటి వాళ్ళపై వేటు తప్పదనే భావనలో తెలంగాణ ప్రజలు ఉంటున్నట్లుగా వివరించారు. గతంలో మంత్రివర్గ కూర్పు జరగబోతున్నట్లు పలు సందర్భాల్లో చివరి దశ వరకు వచ్చి రాజకీయ పరిణామాలు దృష్ట్యా నిలిచిపోయిన సందర్భాలు ఉన్నప్పటికిని రెండు మంత్రి పదవులతో పాటు ఇతర మంత్రి పదవులు ఖాళీ చేయబడుతూ కొత్త వాళ్లకు అవకాశం కల్పించే విధానంపై స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంగా వెల్లడిస్తే తప్ప ఇలాంటి చర్చలకు స్పష్టమైన ఆధారాలు లభించే ఆస్కారం లేదన్నారు. మొత్తం మీదుగా సీఎం రేవంత్ రెడ్డిని మచ్చిక చేసుకునే విషయంలో కొత్త నేతలతో పాటు పాత మంత్రులు అందరూ ఏకమై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవిలో వేడి పుట్టిస్తున్నారని తెలిపారు. తమకే పదవులు దక్కుతాయని ఆశలతో నాయకులంతా ఎవరికి తోచిన విధంగా వాళ్ళు విశ్వాసంతో ఉన్నారని పేర్కొన్నారు. ఏదేమైనా రాష్ట్రంలో మంత్రివర్గ కూర్పు జరుగునో లేదో తెలియదు గాని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మాత్రం ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు సీనియర్ మంత్రులతో పాటు కొత్తగా మంత్రి పదవులలో నియమించబడే నేతల్లో తప్పకుండా ఉంటుందన్న సంగతిని మర్చిపోవద్దన్నారు.

**రెండు మంత్రి పదవుల కోసం 12 మంది పోటీ**

**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో రోజురోజుకి పెరిగిపోతున్న మంత్రి పదవులు ఆశించేవారి సంఖ్య**

**మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్న ఆశావాహులు.**

మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే పీ రామ్మోహన్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే పీ సుదర్శన్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలూ నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్సీ విజయశాంతి సీనియర్ మంత్రులు ఎవరూ తన మాట వినడంలేదని, ఒక ఇద్దరు మంత్రులను కేబినెట్ నుండి తొలగిస్తే ఇక తన ఆధిపత్యానికి అడ్డు ఉండదనే ఆలోచనలో రేవంత్ రెడ్డి ఉన్నట్లు సమాచారం. ఈ విధంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పదవులపై జోరుగా సాగుతున్న ప్రచారాలను నిజం చేస్తారా నివ్వెర పరుస్తారా ఎటు తోచనప్పటికిని ప్రజలకు అనుగుణంగా ప్రజాసేవకు కట్టుబడి పని చేసే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి నాయకునికి మంత్రి పదవిలో చోటు కల్పిస్తే తన నియోజకవర్గంలో చూపిస్తున్న నిజాయితీ సేవ రాష్ట్రవ్యాప్తంగా చేసి నిరూపించగలరని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఏదేమైనా మంత్రి పదవులపై మోజుతో ప్రభుత్వంపై ఒత్తిడి తేకుండా రాష్ట్ర ప్రజల యోగక్షేమాల కోసం పాటుపడుతుంటే మంత్రి పదవులు అవే వరిస్తాయనే ధీమలో రాజకీయ నాయకులు ఉండాలని తెలిపారు.

# అనుమతి లేకుండా చెట్ల కొమ్మలు తొలగిస్తే కఠిన చర్యలు

వాల్టా చట్టం ప్రకారం రూ.30 వేల జరిమానా విధింపు



**హన్మకొండ, 19 మే 2026(జై భీమ్ న్యూస్)**


జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశాల మేరకు హన్మకొండ ఎన్‌జీఓస్ కాలనీలో అనుమతి లేకుండా చెట్ల కొమ్మలు తొలగించిన ఘటనపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. హన్మకొండలోని సుమంగలి ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతంలో ఇంటి ముందు ఉన్న చెట్ల కొమ్మలను అనుమతి లేకుండా తొలగించిన విషయాన్ని జిల్లా కలెక్టర్ తీవ్రంగా పరిగణించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నగరంలోని చెట్ల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. చెట్లను నరికివేయడం లేదా కొమ్మలను తొలగించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేసిన కలెక్టర్, సంబంధిత వ్యక్తిపై వాల్టా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జీడబ్ల్యూఎంసీ హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. దీంతో అనుమతి లేకుండా చెట్ల కొమ్మలను తొలగించిన వ్యక్తిపై ఒక్కో చెట్టుకు రూ.5 వేల చొప్పున మొత్తం రూ.30 వేల జరిమానా విధించినట్లు హార్టికల్చర్ అధికారి రమేష్ తెలిపారు. నగర హరితాభివృద్ధి, పర్యావరణ సమతుల్యత పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. చెట్ల తొలగింపులు లేదా కొమ్మల కత్తిరింపులకు సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజలకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాజనీతి శాస్త్రంలో కుమారస్వామికి డాక్టరేట్

**హన్మకొండ, 19 మే 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం పరిశోధకులు చీకటి కుమారస్వామి డాక్టరేట్ సాధించారు. ఈ మేరకు మంగళవారం కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ కుమారస్వామికి డాక్టరేట్ ప్రకటించారు. రోల్ ఆఫ్ రీజినల్ పొలిటికల్ పార్టీస్ ఇన్ ఇండియా విత్ స్పెషల్ రిఫరెన్స్ టు తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని రూపొందించినందుకు ఆయనకు డాక్టరేట్ లభించింది. కేయూ రాజనీతి శాస్త్ర విభాగం సీనియర్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రన్ పర్యవేక్షణలో కుమారస్వామి తన పరిశోధన పూర్తి చేశారు. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్ధాపూర్ గ్రామానికి చెందిన కుమారస్వామి ఐదు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరిశోధన పత్రాలను ప్రచురించారు. సిద్ధాపూర్, సీకేఎం, ఎల్బీ కళాశాలలో 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యను పూర్తి చేసిన ఆయన, కాకతీయ యూనివర్సిటీలో రాజనీతి శాస్త్రంలో ఎంఏ పట్టా పొందారు. అనంతరం వరంగల్ తాళ్ల పద్మావతి కళాశాలలో బి.ఎడ్ పూర్తి చేశారు. ఎంపిల్ ప్రవేశ పరీక్షల్లో యూనివర్సిటీ రెండో ర్యాంక్ సాధించిన కుమారస్వామి ప్రస్తుతం హనుమకొండలోని శ్రీ మేధావి జూనియర్ కళాశాల లో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ సాధించిన కుమారస్వామిని ఆయన తల్లిదండ్రులు రామచంద్రం-వీరలక్ష్మి, ప్రొఫెసర్లు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, గ్రామస్తులు అభినందించారు.





OFFICE OF THE CONTROLLER OF EXAMINATIONS
KAKATIYA UNIVERSITY
WARANGAL - 506 009 (TELANGANA)
(Accredited with A+ Grade by NAAC)

No. 114 /Ph.D./E1/KU/2026 Date: 13-05-2026

**PRESS NOTE**

Mr/Ms. **Kumaraswamy. Ch**, Research Scholar in **Political Science,** Kakatiya University, Warangal, who has presented the thesis entitled **"ROLE OF REGIONAL POLITICAL PARTIES IN INDIA WITH SPECIAL REFERENCE TO TELANGANA STATE"** has been declared qualified for the Degree of **Doctor of Philosophy** (Ph.D) in **Political Science** of Kakatiya University.

"By Order"

CONTROLLER OF EXAMINATIONS

Copy forwarded for information to:

1. The Registrar, Kakatiya University, Warangal.
2. The Secretary, University Grants Commission, New Delhi-110 002.
3. The Editor, University News, A.I.U., 16 Kotla Marg, New Delhi-110 002.
4. The Dean, Faculty of Social Sciences, KU, Warangal.
5. The Coordinating Officer, U.G.C. Unit, Kakatiya University, Warangal.
6. The Principal, University College , K.U.Wgl.
7. The Chairperson, Board of Studies in Political Science, K.U., Wgl.
8. The Head, Department of Political Science, KU, Wgl.
9. The E X A M I N E R.
10. **Prof. V. Ramchandram** (Supervisor), Department of Political Science, KU, Wgl.
11. The Nodal Officer, Kakatiya University, Warangal.
12. The Member-in-Charge, University Library, Kakatiya University, Warangal.
13. The Deputy Registrar (Admn.), Kakatiya University, Warangal.
14. The Public Relations Officer, Kakatiya University, Warangal.
15. The Secretary to Vice-Chancellor, Kakatiya University, Warangal.
16. The Documentation Section (E5), Examination Branch, KU, Warangal.
17. The Person concerned (**Kumaraswamy. Ch** S/D/o. **Ramachandram**).

[Press Note No.4590]

***

# రాష్ట్రంలో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించి, అమలు చేయాలి

**పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ. నాయిని రాజేందర్ రెడ్డి కి పి.డి.ఎస్.యు.వినతి**

**హన్మకొండ 19-మే-2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించి, పకడ్బందీగా అమలు చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు)వరంగల్-హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ బాలసముద్రంలో గల వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ (హైస్కూల్స్ ట కాలేజీ) విద్యాసంస్థల యాజమాన్యాలు సామాన్య, మధ్యతరగతి ప్రజల అమాయకత్వాన్ని, ఆశలను, ఆసరాగా చేసుకుని అడ్డు అదుపు లేకుండా, రకరకాల పేర్లతో విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యారంగాన్ని వ్యాపారమయంగా మార్చి వేస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల కోసం, ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తూన్న ఫీజుల భారాన్ని మోయలేక ఉన్న కొద్దిపాటి ఆస్తిపాస్తులను సైతం అమ్ముకుంటూ ఆర్థికంగా, మానసికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి అదనపు సెక్షన్లు, బ్రాంచ్ లు నెలకొల్పుకుంటున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా వారి ఫీజుల దోపిడీకి కొమ్ముకాస్తూన్నారని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నుండి ప్రజలను రక్షించాలని కోరారు.




ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఫీజుల భారం తొలగించేందుకు, విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక కమిటీ వేశారని గుర్తు చేశారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల విద్యార్థుల చదువుల కొనసాగింపుకు ఫీజులు భారం కాకుండా చూసిన చరిత్ర ప్రజలందరూ ఎప్పటికీ మరిచిపోలేని గుర్తు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు ఫీజుల భారంతో ఆర్థికంగా చితికిపోతున్న విషయాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా త్వరలోనే ప్రజలందరికి ఫీజుల భారం నుండి విముక్తి కల్పిచే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, చదువుల కొనసాగింపు విషయంలో ఏ ఒక్కరు ఇబ్బందులు పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్-హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, జిల్లా ఉపాధ్యక్షులు పి.అనూష, జిల్లా నాయకులు వంశీ, డి.వినయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి





**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరగాలి**
**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**

**హన్మకొండ, 19 మే 2026 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలో బడిబాట కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను గణనీయంగా పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఈ నెల 16వ తేదీ నుంచి జూన్ 19 వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాల పురోగతిపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కనీసం పది శాతం పెరిగేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామస్థాయిలో సర్పంచులు, వార్డు సభ్యులు, మండల అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులను బడి బాట కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, సురక్షిత వాతావరణం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అన్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో గతంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను ఈ విద్యా సంవత్సరం నుంచి తిరిగి ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నమోదు తక్కువగా ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ అందిస్తున్నందున అర్హులైన ప్రతి విద్యార్థికి ఈ సౌకర్యం చేరేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న ప్రతి చిన్నారి విద్యాభ్యాసంలో భాగస్వామి కావాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు సంయుక్తంగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో భవనాలకు రంగులు వేయడం, పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయడం వంటి చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా యూడైస్ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల అర్హతలు, అనుమతులు, ఫీజుల నిర్మాణం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్న విషయాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని డీఈవో, ఎంఈవోలను ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న జనగణన కార్యక్రమంలో ఎన్యూమరేటర్లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు గృహాల లెక్కింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, ఏఎంఓ డాక్టర్ మన్మోహన్, బడిబాట కార్యక్రమ కమ్యూనిటీ కోఆర్డినేటర్ సుమా, జీసీఈవో సునీత, జిల్లాలోని 14 మండలాల ఎంఈవోలు, పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రకృతి కోసం పరిరక్షణ.. సమాజం కోసం చైతన్యం..

**ప్రజల భవిష్యత్తుపై మేధోమథనం**

**హైదరాబాద్,19 మే 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రకృతి పరిరక్షణ, సమాజ మార్పు, యువత భవిష్యత్తు వంటి కీలక అంశాలపై జైభీమ్ టీవీ అధినేత డాక్టర్ బరిగెల శివ సమక్షంలో విస్తృత చర్చ జరిగింది. ఈ సమావేశంలో ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు, ప్రజాకవి జయరాజ్ మరియు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వ్యక్తిగత కార్యదర్శి రవి పాల్గొన్నారు. సమాజంలో పెరుగుతున్న సమస్యలు, మానవ విలువల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ అవసరం, ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో సాహిత్యం మరియు మీడియా పాత్రపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ప్రజాకవి జయరాజ్ మాట్లాడుతూ సాహిత్యం సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా మారాలని, రచయితలు ప్రజల సమస్యలను తమ రచనల ద్వారా వెలుగులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. అలాగే ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రవన్న మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.



యువత సామాజిక బాధ్యతను గుర్తించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ మీడియా ప్రజల సమస్యలకు అద్దంలా పనిచేయాలని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం మీడియా బాధ్యత అని అన్నారు. ప్రజా చైతన్యం కోసం కృషి చేసే కవులు, అధికారులు, సామాజిక నాయకులు ఒకే వేదికపై సమావేశమై చర్చించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. “మనిషి కోసం మాట – సమాజం కోసం పోరాటం – ప్రకృతి కోసం పరిరక్షణ” అనే సందేశంతో జరిగిన ఈ సమావేశం అందరికీ స్ఫూర్తినిచ్చింది.

# కృత్రిమ మేధస్సు - జీవిత నైపుణ్యాలపై ఉచిత శిక్షణ



**హన్మకొండ, 19 మే 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు “ఎఐ అండ్ లైఫ్ స్కిల్స్” పై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా డైరెక్టర్ తెలిపారు. ఆధునిక సాంకేతికతలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ‘మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్’ సహకారంతో ఈ శిక్షణను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ జూన్ 1 నుంచి జూలై 4 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ విద్యార్హత కలిగి, 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులని వెల్లడించారు. శిక్షణలో భాగంగా వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలకు అవసరమైన లైఫ్ స్కిల్స్‌తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రాథమిక అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ కూడా అందజేయనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు హనుమకొండ బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 0870-2571192 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# ఆదర్శ నేత సుందరయ్య ఆశయాలను కొనసాగించాలి

**సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యుడు మంద సంపత్**






**హన్మకొండ, 19 మే 2026(జై భీమ్ న్యూస్)**

పుచ్చలపల్లి సుందరయ్య దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, నిరాడంబర జీవనానికి ప్రతీక అని, ఆయన ఆశయాలను నేటి తరాలు కొనసాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఎం హన్మకొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి మరియు జిల్లా కమిటీ సభ్యుడు మంద సంపత్ పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండలోని 30వ డివిజన్ అంబేద్కర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ, 31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్, 49వ డివిజన్ భగత్‌సింగ్ నగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, కారల్ మార్క్స్ కాలనీ కోట చెరువు ప్రాంతాల్లో సుందరయ్య 41వ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మిక, రైతాంగ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత సుందరయ్య అని కొనియాడారు. సమసమాజ నిర్మాణం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చిన్న వయసులోనే సమాజంలోని అసమానతలను గుర్తించిన ఆయన, కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ తన పేరులోని “రెడ్డి” అనే కుల సూచికను తొలగించుకున్నారని తెలిపారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ పేదల పక్షాన నిలిచి, తనకు వచ్చిన ఆస్తిని పేదలకు పంచిపెట్టిన నాయకుడు సుందరయ్య అని గుర్తుచేశారు. సమాన పనికి సమాన వేతనం కోసం పోరాడిన ఆయన, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన సుందరయ్య, వ్యక్తిగత స్వార్థం పెరగకూడదనే ఆలోచనతో వివాహం అనంతరం కుటుంబ నియంత్రణ పాటించిన మహోన్నత నాయకుడని తెలిపారు. పార్లమెంటుకు సైకిల్‌పై వెళ్లిన ఆదర్శ పార్లమెంటేరియన్‌గా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దూడపాక రాజేందర్, ఇస్లావత్ రవీందర్, యజ్ఞం స్రవంతి, శ్వేత, ప్రవళిక, మనోహర్, శ్రీకాంత్, సరిత, సౌజన్య, నాలగిరి కొమురయ్య, ఉప్పలయ్య, సదానందం, శనిగరం నవీన్, రమేష్, అనిల్, శేషు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో నిరుద్యోగ యువతకు భారీ జాబ్ మేళా

**వరంగల్, 19 మే 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 22వ తేదీన భారీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డా. మల్లయ్య గౌడ్ తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థ అడెక్కో గ్రూప్ ఇండియా ద్వారా పలు ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఈ జాబ్ మేళాలో ఇంజినీర్లు, వైర్‌మన్, ఇన్‌సైడ్ స్టోర్ ప్రమోటర్లు, హెల్పర్లు, ప్యాకర్స్ తదితర పోస్టులకు మొత్తం 30 ఖాళీలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఉద్యోగాలకు 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఎస్‌ఎస్సి, ఐటిఐ, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, బీటెక్ (ఈఈఈ/ఈసిఈ) విద్యార్హతలు కలిగిన వారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.14 వేల నుంచి రూ.27 వేల వరకు వేతనం అందజేయడంతో పాటు ఈఎస్‌ఐ, పీఎఫ్, ఇతర ప్రోత్సాహకాలు కూడా కల్పించనున్నట్లు వివరించారు. ఎంపికైన వారికి హైదరాబాద్ మరియు షాద్‌నగర్ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్లతో ఈ నెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో నిర్వహించే జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 7893394393 నంబర్‌ను సంప్రదించాలని అధికారులు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని మంచి ఉద్యోగాలను సాధించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి డా. మల్లయ్య గౌడ్ కోరారు.




# హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్




**హసన్‌పర్తి, 19 మే 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని వంగపహాడ్ గ్రామంలో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయాన్ని హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వంగపహాడ్ గ్రామానికి చెందిన గుండెబోయిన రాకేశ్ (25), వెంకటేష్ కుమారుడు, కూలీ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. డిగ్రీలో ఫెయిల్ అయిన అనంతరం ఇంటి వద్దనే ఉంటూ మద్యం సేవించడం, జల్సాలకు అలవాటు పడినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడు తన ఇంటికి సమీపంలో నివసించే కోరే కుమారస్వామి కుటుంబ సభ్యులతో తరచూ గొడవలు పడుతూ వారిపై పగ పెంచుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో వారిని చంపాలనే ఉద్దేశంతో తన ఇంట్లో రెండు కత్తులను దాచిపెట్టి అవకాశం కోసం ఎదురు చూస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. వంగపహాడ్ గ్రామంలో కురుమ కుల సంఘం ఆధ్వర్యంలో భీరన్న స్వామి కళ్యాణోత్సవాలు జరుగుతున్న సందర్భంగా, ఈ నెల 17వ తేదీ రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో కోరే కుమారస్వామి ఇంటి వద్ద కుటుంబ సభ్యులు, బంధువులు భోజనం చేస్తుండగా నిందితుడు అక్కడికి వెళ్లాడు. మద్యం మత్తులో కుమారస్వామి కుమారుడు ఋషికేశ్‌తో గొడవకు దిగిన రాకేశ్, బీరు సీసాతో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. అడ్డు వచ్చిన కోరే కుమారస్వామి మరియు అతని బంధువుపై కత్తులతో దాడి చేసి హత్య చేయడానికి ప్రయత్నించినట్లు కేసులో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు రాకేశ్‌పై గతంలో కూడా రెండు కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. తేది 19.05.2026న నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు. అదేవిధంగా మండల ప్రజలు, యువత చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**అదనపు కలెక్టర్ ఎన్. రవి**



**హన్మకొండ, 19 మే 2026(జై భీమ్ న్యూస్)**

ప్రైవేట్ క్లినిక్‌లు, డయాగ్నొస్టిక్ సెంటర్లు, ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా రిజిస్టరింగ్ అథారిటీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రుల్లో అందించే సేవలు, నిర్వహించే పరీక్షలకు వసూలు చేసే రుసుముల వివరాలతో కూడిన ధరల పట్టికను రోగులు మరియు వారి సహాయకులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించారు. ఇన్ఫెక్షన్ నియంత్రణ చర్యలు, ఫైర్ సేఫ్టీ నిబంధన లను కచ్చితంగా అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ జిల్లాలోని ఆసుపత్రులపై నిర్వహించిన తనిఖీలు, జారీ చేసిన నోటీసులు, తీసుకున్న చర్యల వివరాలను కమిటీ సభ్యులకు వివరించారు. జిల్లాలో ప్రస్తుతం 780 ప్రైవేట్ క్లినిక్‌లు, ఆసుపత్రులతో పాటు 118 ప్రభుత్వ డిస్పెన్సరీలు, పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు, ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు ఇతర ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ పొందినట్లు తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ ముక్క దిలీప్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, స్టాటిస్టికల్ అధికారి జి. ప్రసన్నకుమార్, డెమో వి. అశోక్ రెడ్డి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో బీసీల ఉపాధికి కొత్త స్కీం..

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

బీసీలకు శాశ్వత ఉపాధి కల్పించి, వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత స్పష్టం చేశారు. ఇందుకోసం 'ఆదరణ 3.0' పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మంగళవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో బీసీ సంక్షేమ శాఖ అధికారులతో ఈ పథకం అమలుపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఆదరణ 3.0 పథకానికి ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించిందని మంత్రి సవిత వెల్లడించారు. ఈ పథకం ద్వారా కుల వృత్తిదారులకు ఆధునిక పనిముట్లు అందించి, వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దనున్నట్లు వివరించారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదరణ 1, ఆదరణ 2 పథకాలను విజయవంతంగా అమలు చేశారని, ఇప్పుడు దానికి కొనసాగింపుగా ఆదరణ 3.0కు శ్రీకారం చుట్టినట్లు గుర్తుచేశారు.

## ప్రభుత్వ భూముల ఆక్రమణపై చర్యలు తప్పవు

**ఖాజీపేట తహసీల్దార్ సిహెచ్ రాజు హెచ్చరిక**

**ఖాజీపేట, 19 మే 2026 (జై భీమ్ న్యూస్)**

ఖాజీపేట మండలం శాంపేట గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఖాజీపేట తహసీల్దార్ సిహెచ్ రాజు హెచ్చరించారు. తహసీల్దార్ విడుదల చేసిన ప్రకటనలో శాంపేట గ్రామంలోని సర్వే నంబర్ 22కు చెందిన ప్రభుత్వ భూమిలో గతంలో అక్రమ మైనింగ్ కారణంగా ఏర్పడిన గుంతలను భద్రకాళి చెరువు నుండి మట్టిని తరలించి పూడ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం కొందరు వ్యక్తులు ఆ భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. అక్రమ ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సిహెచ్ రాజు హెచ్చరించారు.


## యువతలో చరిత్రపై అవగాహన పెంపొందించాలి

**మ్యూజియంలో ప్రత్యేక పోస్టర్ ఆవిష్కరించిన ద జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, 19 మే 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న యూత్ అండ్ స్పోర్ట్స్ వారోత్సవాల్లో రెండో రోజు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం వరంగల్‌లోని పురావస్తు శాఖ మ్యూజియాన్ని సందర్శించి ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతలో చరిత్ర, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన వారసత్వ సంపదను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలను ప్రజలకు చేరువ చేయడంలో యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని, యువత సామాజిక చైతన్యంతో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) వైవీ గణేష్, జడ్పీ సీఈవో రాంరెడ్డి, పశుసంవర్ధక శాఖ జేడీ బాలకృష్ణ, పురావస్తు శాఖ ఏడీ బుజ్జి, యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి అనిల్ తదితర సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.






## నల్లబెల్లి గ్రామ అభివృద్ధిపై మంత్రులతో సర్పంచ్ భేటీ

**ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ అంశాలపై వినతి**



**హైద్రాబాద్, 19 మే 2026(జై భీమ్ న్యూస్)**

నల్లబెల్లి గ్రామ అభివృద్ధి, గ్రామ ప్రజల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ తెలంగాణ ప్రభుత్వ మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో నల్లబెల్లి గ్రామానికి అధిక సంఖ్యలో ఇళ్లు కేటాయించాలని కోరారు. గ్రామంలో అర్హులైన పేద కుటుంబాలు అధిక సంఖ్యలో ఉన్నందున ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రిని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కూడా కలిశారు. గ్రామ ప్రజలకు సంబంధించిన సంక్షేమ అంశాలు, ప్రభుత్వ పథకాల అమలుపై ఆయనతో చర్చించినట్లు సమాచారం. నల్లబెల్లి గ్రామ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వ సహకారాన్ని మరింతగా తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ పేర్కొన్నట్లు తెలిసింది. గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో చేరేలా కృషి కొనసాగిస్తామని తెలిపారు.

## మహిళా పోలీస్ స్టేషన్ల స్థాన మార్పు

**మే 21 నుంచి కొత్త ప్రాంతాల్లో సేవలు**

**వరంగల్, 19 మే 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహిళా పోలీస్ స్టేషన్ల (డబ్ల్యూపీఎస్) స్థానాలను మార్చినట్లు పోలీస్ కమిషనరేట్ ప్రకటించింది. పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదీ నుంచి డబ్ల్యూపిఎస్-1, డబ్ల్యూపిఎస్-2 పోలీస్ స్టేషన్ల స్థానాలు పరస్పరం మారనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఎండోమెంట్ కార్యాలయం వెనుక, పాత సెంట్రల్ జైలు ఎదురుగా ఉన్న డబ్ల్యూపిఎస్-1 పోలీస్ స్టేషన్‌ను సుబేదారి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డబ్ల్యూపిఎస్-2 స్థానానికి మార్చనున్నట్లు తెలిపారు. అలాగే ప్రస్తుతం సుబేదారి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డబ్ల్యూపిఎస్-2 పోలీస్ స్టేషన్‌ను రంగంపేటలోని పాత సెంట్రల్ జైలు ఎదురుగా ఉన్న డబ్ల్యూపిఎస్-1 ప్రస్తుత భవనానికి తరలించనున్నట్లు పేర్కొన్నారు. మే 21, 2026 నుంచి హనుమకొండ జిల్లా ప్రజలు భార్యాభర్తల సమస్యల పరిష్కారం కోసం సుబేదారి లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ పైన ఉన్న డబ్ల్యూపిఎస్-1ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా వరంగల్, జనగాం జిల్లాల ప్రజలు తమ కుటుంబ సమస్యల పరిష్కారం కోసం రంగంపేటలోని పాత సెంట్రల్ జైలు ఎదురుగా ఉన్న డబ్ల్యూపిఎస్-2 పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రకటన విడుదల చేశారు.


WARANGAL POLICE | TELANGANA POLICE

వరంగల్ పోలీస్ కమిషనరేట్ వారి వారి ముఖ్య గమనిక

మహిళా పోలీస్ స్టేషన్ల (WPS) స్థానాల మార్పిడి

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ తెలియజేయునది గౌరవనీయులైన వరంగల్ పోలీస్ కమీషనర్ గారి ఉత్తర్వుల మేరకు, తేదీ: 21-05-2026 (గురువారం) నుండి క్రింది మహిళా పోలీస్ స్టేషన్లు కొత్త ప్రాంతాల్లోకి మార్చబడుతున్నాయి.

1. WPS-1 (హనుమకొండ జిల్లా పరిధి)
పాత స్థానం: ఎండోమెంట్ ఆఫీస్ వెనుక / పాత సెంట్రల్ జైల్ ఎదురుగా.
NEW కొత్త స్థానం: సుబేదారి లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ పైన (WPS-2 ఉన్న స్థానంలో).
గమనిక: హనుమకొండ జిల్లా పరిధిలోని ప్రజలు తమ భార్యాభర్తల సమస్యల పరిష్కారం కోసం ఇకపై సుబేదారి పోలీస్ స్టేషన్ పై అంతస్తులోని WPS-1 ను సంప్రదించవలెను.

2. WPS-2 (వరంగల్ మరియు జనగాం జిల్లాల పరిధి)
పాత స్థానం: సుబేదారి పోలీస్ స్టేషన్ పైన.
NEW కొత్త స్థానం: రంగంపేటలో, ఎండోమెంట్ ఆఫీస్ వెనుక / పాత సెంట్రల్ జైల్ ఎదురుగా (WPS-1 ఉన్న స్థానంలో).
గమనిక: వరంగల్ మరియు జనగాం జిల్లాల పరిధిలోని ప్రజలు తమ భార్యాభర్తల సమస్యల పరిష్కారం కోసం ఇకపై రంగంపేటలోని పాత సెంట్రల్ జైలు ఎదురుగా ఉన్న WPS-2 ను సంప్రదించవలెను.

గడువు: 21.05.2026 నుండి ఈ మార్పులు పూర్తిగా అమలులోకి వస్తాయి.

కావున ప్రజలందరూ ఈ మార్పును గమనించి, పోలీసు శాఖకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి.

ఇట్లు,
సంప్రీత్ సింగ్, ఐపీఎస్,
వరంగల్ పోలీస్ కమిషనరేట్.

# గంటూరుపల్లిలో ఉపాధి హామీ పనుల పరిశీలన





**కూలీలతో ముచ్చటించిన జిల్లా సీఈవో శేషాద్రి**

**హసన్‌పర్తి, 19 మే 2026 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలంలోని గంటూరుపల్లి గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) పనులను జిల్లా సీఈవో శేషాద్రి మంగళవారం పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన ఆయన పనుల నాణ్యత, కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పనుల్లో పాల్గొంటున్న ఉపాధి కూలీలతో సీఈవో నేరుగా మాట్లాడారు. వారికి ఉపాధి పనులు సక్రమంగా లభిస్తున్నాయా, వేతనాలు సమయానికి అందుతున్నాయా, పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పిస్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కూలీలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తోందని సీఈవో శేషాద్రి పేర్కొన్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశాల్లో కూలీలకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుమనా వాణి, ఏపీఓ విజయలక్ష్మి, కార్యదర్శి అనూష, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ

**అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు**
**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**





**ములుగు, 19 మే 2026(జై భీమ్ న్యూస్)**

అక్రెడిటేషన్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అక్రిడికేషన్ దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల జారీతో పాటు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, మంగళవారం (ఈ రోజు) అక్రెడిటేషన్ మార్గదర్శకాలకు నూతనంగా విడుదలైన నూతన ప్రభుత్వ ఉత్తర్వుల లోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటిలోని అంశాలను పరిగణనలోకి తీసుకుని జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డు అందే విధంగా చూడాలని కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకమని, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫీక్, డిఎంఎసి కమిటీ సభ్యులు ఎం.డి. షఫీ అహ్మద్, గడ్డం దేవేందర్, బి. పృథ్వీరాజ్, బండారి లక్ష్మణ్, ఎం.డి. అబ్దుల్ గఫార్, చుంచు రవి, కే. రాజేష్, వడ్లకొండ వీరయ్య, బి.అశోక్, జూనియర్ అసిస్టెంట్ కొత్తపల్లి శంకర్ పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు ట్రాక్‌సూట్స్ పంపిణీ

**క్రీడల్లో రాణించాలని కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచన**



**ములుగు, 19 మే 2026( జై భీమ్ న్యూస్)**

నిర్మాణ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెజ్లింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు 40 ట్రాక్‌సూట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు క్రమశిక్షణతో శిక్షణ తీసుకొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు క్రీడలను కెరీర్‌గా మలుచుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయడం అభినందనీయమన్నారు. ట్రాక్‌సూట్స్ అందుకున్న క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బండి భగీరథ్ కేసులో బిగుస్తున్న ఉచ్చు..

**కీలకంగా మారిన స్నేహితుల వాంగ్మూలాలు**
**ముగ్గురు యువతులు సహా 10 మంది స్నేహితుల వాంగ్మూలాలు నమోదు**
**భగీరథ్‌ను కస్టడీకి కోరుతూ నేడు పిటిషన్ వేయనున్న దర్యాప్తు బృందం**
**సీసీటీవీ ఫుటేజ్, సోషల్ మీడియా డేటా సేకరణపై పోలీసుల దృష్టి**
**సోషల్ మీడియా ఖాతాల్లోని డేటాను రిట్రీవ్ చేసేందుకు ప్రయత్నం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

సంచలనం సృష్టించిన బండి భగీరథ్ పోక్సో కేసులో దర్యాప్తును పోలీసులు మరింత వేగవంతం చేశారు. ఈ కేసు విచారణలో భగీరథ్ స్నేహితుల వాంగ్మూలాలు అత్యంత కీలకంగా మారనున్నాయి. బాధితురాలి తల్లి ఫిర్యాదులో పేర్కొన్న సంఘటనల సమయంలో భగీరథ్‌తో పాటు ఉన్న స్నేహితుల పాత్రపై పోలీసులు దృష్టి సారించారు. ఇప్పటికే ముగ్గురు యువతులు సహా దాదాపు పది మంది స్నేహితుల వాంగ్మూలాలను పోలీసులు నమోదు చేసినట్లు సమాచారం. సోమవారం కూడా ఇద్దరు యువకులు, ఒక యువతిని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో సుమారు రెండు గంటల పాటు విచారించి వారి స్టేట్‌మెంట్లను రికార్డ్ చేశారు. గతేడాది అక్టోబర్ 25న నానక్‌రామ్‌గూడలోని ఓ అపార్ట్‌మెంట్‌కు, డిసెంబర్ 31న మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లి మద్యం మత్తులో తన కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడినట్లు బాధితురాలి తల్లి ఆరోపించిన నేపథ్యంలో, ఆయా ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌తో పాటు ఇతర సాంకేతిక ఆధారాలను పోలీసులు సేకరిస్తున్నారు. భగీరథ్, బాధితురాలి మధ్య ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ ద్వారా పరిచయం పెరిగినందున, వారి సోషల్ మీడియా ఖాతాల్లోని డేటాను రిట్రీవ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. నిందితుడి మొబైల్ ఫోన్‌ను ఇప్పటికే ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి కాల్ రికార్డులు, వాట్సాప్ చాట్‌లను విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం చర్లపల్లి జైలులో ఉన్న భగీరథ్‌ను విచారించేందుకు ఏడు రోజుల కస్టడీ కోరుతూ పోలీసులు మంగళవారం కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. కస్టడీలోకి తీసుకున్న తర్వాత, ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను ముందుపెట్టి లోతుగా ప్రశ్నించాలని భావిస్తున్నారు. ఈ కేసు తదుపరి విచారణ మొత్తం మల్కాజిగిరి పోక్సో కోర్టు పరిధిలో జరగనుంది. కేసు తీవ్రత దృష్ట్యా సాధ్యమైనంత త్వరగా దర్యాప్తు పూర్తి చేసి అభియోగపత్రం దాఖలు చేయాలని పోలీసులు లక్ష్యంగా పెట్టుకున్నారు. కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ కేసు దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు.

## ప్రియుడి మోజులో కన్నతల్లి ఘాతుకం..

**కుమార్తెను నీళ్ల ట్యాంకులో పడేసి.. మూతపెట్టి నీటితో నింపి హత్య!**
**ప్రియుడితో పెళ్లికి అడ్డుగా ఉందని కూతురిని హత్య చేసిన తల్లి**
**హైదరాబాద్ అల్వాల్‌లో వెలుగు చూసిన దారుణం**
**పాప కనిపించడం లేదంటూ నాటకం**
**సీసీటీవీ ఫుటేజ్‌తో గుట్టురట్టు**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ప్రియుడి మోజులో పడి కన్న కూతురినే అత్యంత కిరాతకంగా హత్య చేసిందో తల్లి. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని భావించి, ఆరేళ్ల చిన్నారిని నీటి ట్యాంకులో పడేసి చంపేసింది. ఈ దారుణ ఘటన హైదరాబాద్‌లోని అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగు చూసింది. ఓల్డ్ అల్వాల్‌కు చెందిన రేఖ (27)కు కొన్నేళ్ల క్రితం రాజు అనే వ్యక్తితో వివాహమైంది. వారికి తన్విక (6) అనే కుమార్తె ఉంది. అయితే భర్తతో విభేదాల కారణంగా విడిపోయి, తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఈ క్రమంలో స్థానికంగా కిరాణా షాపులో పనిచేసే సాయి (21) అనే యువకుడితో ఆమెకు వివాహేతర సంబంధం ఏర్పడింది. తనను పెళ్లి చేసుకోవాలని సాయిపై రేఖ ఒత్తిడి తెచ్చింది. అయితే, ఇప్పటికే కూతురు ఉన్నందున పెళ్లి చేసుకోలేనని అతడు తేల్చి చెప్పాడు. దీంతో తన పెళ్లికి కుమార్తె తన్విక అడ్డుగా ఉందని భావించిన రేఖ ఆమెను చంపాలని నిర్ణయించుకుంది. ఈ నెల 16న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పాపను ఇంటిపైకి తీసుకెళ్లి, నీటి ట్యాంకులో పడేసి మూతపెట్టింది. ఆపై ట్యాంకును నీటితో నింపింది. అనంతరం ఏమీ తెలియనట్టుగా తన కూతురు కనిపించడం లేదని కుటుంబ సభ్యులతో కలిసి నాటకమాడింది. రేఖ సోదరి ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా రేఖ తన కూతురితో డాబాపైకి వెళ్లి ఒంటరిగా తిరిగి రావడం కనిపించింది. అనుమానంతో ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించింది. పోలీసులు రేఖపై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ప్రియుడు సాయి పాత్రపైనా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బండి సంజయ్ రాజీనామా చేయాలనడం సరికాదు: కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

బండి సంజయ్‌ని కేంద్రమంత్రి పదవి నుంచి దించాలని, రాజీనామా చేయించాలని సొంత పార్టీ ఎంపీలే ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మల్లు రవి అన్నారు. కానీ అది మంచి పద్ధతి కాదని అన్నారు. ఆయనను పదవిలో నుంచి దించేస్తే తాము వస్తామని కొందరు భావిస్తున్నారని ఆరోపించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కుమారుడు బండి భగీరథ్ తప్పు చేస్తే బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలనడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా చట్టానికి లొంగిపోయేలా చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించారని కితాబిచ్చారు. మద్యం పాలసీ కేసులో కవిత జైలుకు వెళ్ళినప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. ఇలాంటి అంశాల్లో పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు అన్నాక తప్పు చేస్తారని, కానీ దానిని రాజకీయం చేయడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా సరెండర్ చేశారని గుర్తు చేశారు.

## న్యాయం కోసం వెళ్తే అన్యాయం.. వివాహితను గర్భవతిని చేసిన ఖమ్మం సీఐ

**భర్తపై ఫిర్యాదుకు వచ్చిన మహిళను లోబర్చుకున్న సీఐ రాజు నాయక్**
**పెళ్లి పేరుతో గర్భవతిని చేసి, బలవంతంగా అబార్షన్ చేయించిన వైనం**
**బాధితురాలి ఫిర్యాదుతో సీఐపై కేసు నమోదు, ముందస్తు బెయిల్**
**విచారణలో ఆరోపణలు నిజమేనని తేలడంతో డీజీపీ ఆఫీస్‌కు అటాచ్**




**ఖమ్మం, జై భీమ్ న్యూస్**

ఖమ్మం కమిషనరేట్‌లో పనిచేస్తున్న సీఐ భూక్యా రాజు నాయక్‌ను పోలీసు ఉన్నతాధికారులు హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. భర్తపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ మహిళను పెళ్లి పేరుతో లోబర్చుకుని, గర్భవతిని చేసి, వేధించినట్లు ఆయనపై తీవ్ర ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నారు. ఈ కేసులో ప్రాథమిక విచారణలో ఆరోపణలు నిజమేనని తేలడంతో రాజు నాయక్‌పై బదిలీ వేటు పడింది. 2023లో ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్‌లో రాజు నాయక్ సీఐగా ఉండగా ఓ మహిళ తన భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు నుంచి ఫోన్ నంబర్ తీసుకున్న సీఐ, న్యాయం చేస్తానని నమ్మించి తరచూ ఫోన్లు, మెసేజ్‌లు చేయడం ప్రారంభించాడు. అనంతరం పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఆమెను లోబర్చుకున్నాడు. ఈ క్రమంలో బాధితురాలు గర్భం దాల్చడంతో తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసింది. అయితే, సీఐ ఆమెకు బలవంతంగా కొన్ని ట్యాబ్లెట్లు మింగించడంతో గర్భస్రావం అయిందని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఆ తర్వాత కూడా పెళ్లి విషయాన్ని దాటవేస్తుండటంతో విసిగిపోయిన ఆమె ఈ నెల 7న ఖమ్మం టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు కావడంతో సీఐ రాజు నాయక్ పరారీలోకి వెళ్లి, ఇటీవల ముందస్తు బెయిల్ పొందినట్లు సమాచారం. మరోవైపు, ఈ ఘటనపై జరిగిన అంతర్గత విచారణలో సీఐ వేధింపులకు పాల్పడినట్లు తేలడంతో ఉన్నతాధికారులు అతడిని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. బాధితురాలికి ఇటీవలే ఆమె భర్త నుంచి కోర్టు ద్వారా విడాకులు మంజూరయ్యాయి. ఆమెకు విడాకులు ఇప్పించేందుకు సీఐ రాజు నాయక్ ఆమె భర్తపై ఒత్తిడి తెచ్చినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి.

# తెలంగాణ నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

**ప్రభుత్వ ఉద్యోగాల వయోపరిమితి పెంపు**
**34 నుంచి 44 ఏళ్లకు పెంపు**
**నిరుద్యోగుల వినతుల మేరకు ఉత్తర్వులు**
**ఏడాది పాటు వచ్చే అన్ని నోటిఫికేషన్లకు వర్తింపు**
**నియామకాల ఆలస్యం వల్ల నష్టపోయిన అభ్యర్థులకు లబ్ధి**
**యూనిఫాం సర్వీసుల ఉద్యోగాలకు పెంపు వర్తించదు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి గరిష్ఠ వయోపరిమితిని మరో పదేళ్ల పాటు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం సాధారణ ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి గరిష్ఠ వయోపరిమితి 34 ఏళ్లుగా ఉంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇది ఇప్పుడు 44 ఏళ్లకు పెరిగింది. ఈ అదనపు వయో సడలింపు నిబంధన ఏడాది పాటు రానున్న అన్ని నోటిఫికేషన్లకు వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యోగాల భర్తీలో జరిగిన ఆలస్యం, కరోనా మహమ్మారి, నోటిఫికేషన్లు రాకపోవడం వంటి కారణాల వల్ల ఎంతోమంది నిరుద్యోగులు వయోపరిమితి దాటిపోయి నష్టపోయారు. ఈ నేపథ్యంలో వయోపరిమితిని పెంచాలంటూ నిరుద్యోగ యువత, అభ్యర్థుల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన వినతులను సానుకూలంగా పరిశీలించిన ప్రభుత్వం ఈ పదేళ్ల సడలింపు ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రంలోని వివిధ నియామక సంస్థలు జారీ చేసే అన్ని రకాల జనరల్ ఉద్యోగాల నోటిఫికేషన్లకు ఈ కొత్త నిబంధన వర్తిస్తుంది. అయితే శారీరక దారుఢ్య ప్రమాణాలు అవసరమైన యూనిఫాం సర్వీసులకు మాత్రం ఈ సడలింపు వర్తించదు. పోలీస్, ఎక్సైజ్, ఫైర్, జైళ్లు, అటవీ శాఖల ఉద్యోగాలకు పాత నిబంధనలే కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# హైదరాబాద్‌లో దారుణం..

**స్నేహితుడే నమ్మించి.. బీటెక్ విద్యార్థినిపై అత్యాచారం**
**ఇబ్రహీంపట్నంలో బీటెక్ విద్యార్థినిపై అత్యాచారం**
**టీ తాగుదామని పిలిచి, మద్యం తాగించి అత్యాచారం**
**బాధితురాలి ఫిర్యాదుతో నిందితుడి అరెస్ట్**




హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ శివారు ఇబ్రహీంపట్నంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. నమ్మిన స్నేహితుడే ఓ బీటెక్ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. టీ తాగుదామని పిలిచి, బలవంతంగా మద్యం తాగించి ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌కు చెందిన ఉడుతల విజయ్, ఇబ్రహీంపట్నంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. తనతో పాటే చదువుతున్న యువతితో అతనికి స్నేహం ఉంది. ఈ నెల 14వ తేదీ రాత్రి, టీ తాగుదామని విజయ్ ఆ యువతిని బయటకు పిలిచాడు. ఆమె అంగీకరించడంతో తన కారులో దిల్‌సుఖ్‌నగర్ తీసుకెళ్లాడు. తిరిగి వస్తున్న సమయంలో మార్గమధ్యంలో మద్యం కొనుగోలు చేశాడు. అనంతరం యువతిని ఓ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి బలవంతంగా మద్యం తాగించాడు. ఆమె మత్తులోకి జారుకున్న తర్వాత తన గదికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. మరుసటి రోజు ఉదయం స్పృహలోకి వచ్చిన యువతి, తనపై అత్యాచారం జరిగిందని గ్రహించి తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ నెల 17న ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తు చేపట్టి నిన్న నిందితుడు విజయ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## కనీసం గోనె సంచులు కూడా సమకూర్చలేకపోతున్నారు: గండ్ర వెంకటరమణారెడ్డి

**మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులపై బీఆర్ఎస్ ధ్వజం**
**అన్నదాతలు రోడ్లపై అల్లాడుతున్నారన్న గండ్ర**
**రేవంత్ నకిలీ రైతు బిడ్డ అని ఎద్దేవా**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులు ఇబ్బంది పడుతున్నారంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ముందస్తు ప్రణాళికా లోపం వల్లే అన్నదాతలు రోడ్లపై అల్లాడుతున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. కనీసం గోనె సంచులు సమకూర్చడంలో కూడా రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి 75 సార్లు ఢిల్లీ వెళ్లడానికి సమయం ఉంది కానీ, రైతుల కష్టాలు పట్టించుకోవడానికి తీరిక లేదని... రేవంత్ 'నకిలీ రైతు బిడ్డ' అని గండ్ర ఎద్దేవా చేశారు. క్వింటాకు 7 కిలోల తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని, గతంలో కేసీఆర్ కరోనా సమయంలోనూ ప్రతి గింజా కొన్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోళ్లు వేగవంతం చేయకపోతే బీఆర్ఎస్ తరపున పోరాటాలు ఉద్ధృతం చేస్తామని గండ్ర హెచ్చరించారు.

# బండి బగీరథ్ కేసు.. మరో సిట్ ఏర్పాటు

**బండి బగీరథ్ బెయిల్ కేసును విచారించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి**
**ఆమెను లక్ష్యం చేసుకుని సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు**
**తీవ్రంగా స్పందించిన ప్రభుత్వం.. సిట్ ఏర్పాటు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు, బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో మరో అత్యంత కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు విచారణ జరుపుతున్న హైకోర్టు న్యాయమూర్తిపై సోషల్ మీడియా వేదికగా జరిగిన అనుచిత, అవమానకర ప్రచారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం.. దీనిపై సమగ్ర దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. జాయింట్ సీపీ శ్వేత ఆధ్వర్యంలో ఈ సిట్ పనిచేస్తుందని, న్యాయవ్యవస్థపై జరిగిన ఈ దుష్ప్రచార మూలాలను పూర్తిగా వెలికితీస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. బండి భగీరథ్‌కు సంబంధించిన ముందస్తు బెయిల్ పిటిషన్ తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి. మాధవి దేవి వద్దకు విచారణకు వచ్చింది. ఈ క్రమంలో కొన్ని ఐటీ సెల్స్, సోషల్ మీడియా హ్యాండిల్స్ వేదికగా ఆమెను లక్ష్యంగా చేసుకుని కొన్ని అనుచిత పోస్టులను సర్క్యులేట్ చేశారు. బండి భగీరథ్‌కు గనుక ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే, దానికి ప్రతిఫలంగా జస్టిస్ మాధవి దేవి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పోస్ట్ ఇస్తారంటూ తీవ్ర ఆరోపణలతో కూడిన పోస్టులను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈ వ్యవహారం న్యాయవ్యవస్థ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ కేసు విచారణ ప్రారంభంలోనే జస్టిస్ మాధవి దేవి తనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చట్టప్రకారం విచారణ జరిపే న్యాయమూర్తుల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఇలాంటి పోస్టులు పెట్టడంపై దిగ్భ్రాంతి వ్యక్తమైంది. దీనిపై తెలంగాణ న్యాయమూర్తుల సంఘం నేతలు కూడా తీవ్రంగా స్పందించారు. ఈ ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ, న్యాయవ్యవస్థ ప్రతిష్టను దిగజార్చేలా పోస్టులు పెట్టిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. న్యాయమూర్తుల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సోషల్ మీడియా దాడికి సంబంధించి ఇప్పటికే ప్రధాన నిందితుడైన దామోదర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న మరికొందరిపై కూడా కేసులు నమోదు చేశారు. జాయింట్ సీపీ శ్వేత నేతృత్వంలోని సిట్ బృందం ఇప్పుడు ఈ పోస్టుల వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు, ఏ ఐటీ సెల్స్ దీనిని వ్యాప్తి చేశాయనే కోణంలో లోతైన దర్యాప్తు ప్రారంభించింది.

# ఏసీబీ వలకు జలమండలి అవినీతి తిమింగలం..

**రూ.1.10 కోట్ల నగదు, కేజీ బంగారం స్వాధీనం**
**హైదరాబాద్ వాటర్ బోర్డ్ జీఎం ఎస్.ఎల్. కుమార్ ఇళ్లపై ఏసీబీ దాడులు**
**సోదాల్లో రూ.1.10 కోట్లకు పైగా నగదు, కేజీ బంగారం, ఆస్తి పత్రాల స్వాధీనం**
**హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో 8 చోట్ల ఏకకాలంలో సోదాలు**
**మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.100 కోట్లు ఉండొచ్చని అధికారుల అంచనా**
**కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న ఏసీబీ అధికారులు**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్‌లోని మెట్రో వాటర్ సప్లై అండ్ మురుగునీటి పారుదల బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ)లో భారీ అవినీతి బట్టబయలైంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న పక్కా ఆరోపణలతో వాటర్ బోర్డ్ రెడ్ హిల్స్ విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) ఎస్.ఎల్. కుమార్‌కు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలపై మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా నగదు, బంగారం, ఆస్తి పత్రాలు లభించడంతో అధికారులు సైతం విస్తుపోయారు. ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలో హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మొత్తం 8 ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు జరిగాయి. ఈ రోజు ఉదయం ప్రారంభమైన ఈ తనిఖీల్లో సుమారు రూ. 1.10 కోట్లకు పైగా నగదు, కేజీ బంగారు ఆభరణాలు, 2.5 కిలోల వెండి వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు పలు కీలకమైన ఆస్తి పత్రాలను కూడా సీజ్ చేశారు. హైదరాబాద్ మల్లాపూర్‌లోని కుమార్ నివాసంలో నగదును లెక్కించి, బంగారు ఆభరణాలను సీల్ చేస్తున్న దృశ్యాలు కనిపించాయి. ఏసీబీ ప్రాథమిక అంచనా ప్రకారం కుమార్ ఆస్తుల విలువ మార్కెట్‌లో సుమారు రూ. 100 కోట్ల వరకు ఉండవచ్చని అనుమానిస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీలలో మూడు ఫ్లాట్లు, ఆరు ఓపెన్ ప్లాట్లు, నిజామాబాద్ జిల్లాలో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్టు గుర్తించారు. దీంతో పాటు కొన్ని కార్లు కూడా ఆయన పేరు మీద ఉన్నట్లు తేలింది. ప్రస్తుతం ఎస్.ఎల్. కుమార్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, ఈ ఆస్తుల వెనుక ఉన్న ఆదాయ వనరులపై లోతుగా ప్రశ్నిస్తున్నారు. ఆయనకు సంబంధించిన బ్యాంకు లాకర్లను కూడా తెరిచి తనిఖీ చేయనున్నారు. గతేడాది డిసెంబర్‌లోనూ రవాణా శాఖకు చెందిన డిప్యూటీ కమిషనర్ మూడ్ కిషన్ కేసులో ఏసీబీ సుమారు రూ. 100 కోట్లకు పైగా అక్రమాస్తులను గుర్తించిన విషయం తెలిసిందే. ఇప్పుడు వాటర్ బోర్డ్ అధికారి కేసులోనూ అదే స్థాయిలో ఆస్తులు బయటపడటం తెలంగాణలో కలకలం రేపుతోంది. ఈ సోదాలపై పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు సాయంత్రం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం కొత్త హెల్త్ స్కీమ్

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా "ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్"ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య భద్రత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. ఆర్థిక శాఖ సూచనల ప్రకారం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ తమ కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను తప్పనిసరిగా సమర్పించాలి. ఈ సమాచారం భవిష్యత్తులో ఆరోగ్య సేవలు, క్యాష్‌లెస్ చికిత్స వంటి ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది.

# మౌనిక వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుంది: మంచు మనోజ్ ప్రకటన

**వచ్చే ఎన్నికల్లో తన భార్య మౌనిక పోటీ చేస్తుందన్న మనోజ్**
**ప్రస్తుతం తాము రాజకీయాల్లో భాగమయ్యామని స్పష్టీకరణ**
**'ఐక్య' సంస్థకు రాజకీయాలకు సంబంధం లేదని వెల్లడి**
**సేవా కార్యక్రమాలకు సొంత నిధులు వెచ్చిస్తానని ప్రకటన**
**తండ్రితో గొడవలపై సరదాగా స్పందించిన మనోజ్**



ఆళ్లగడ్డ, జై భీమ్ న్యూస్

టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ తన భార్య భూమా మౌనిక రెడ్డి రాజకీయ ప్రవేశంపై కీలక ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆమె పోటీ చేస్తుందని వెల్లడించారు. తాము ప్రస్తుతం రాజకీయాల్లో భాగమయ్యామని తెలిపారు. రేపు (మే 20న) తన పుట్టినరోజు సందర్భంగా నేడు ఆయన మీడియాతో సమావేశమయ్యారు. ఇటీవలే తాను ప్రారంభించిన (AIKYA... Dhairya Sena Samithi) సంస్థపై వస్తున్న సందేహాలకు ఈ సందర్భంగా ఆయన సమాధానమిచ్చారు. 'ఐక్య' అనేది రాజకీయ సంస్థ కాదని, ప్రజల గొంతుకగా ఉండేందుకు దాన్ని ప్రారంభించానని మనోజ్ తెలిపారు. ఈ సంస్థకు, రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'ఐక్య' కార్యకలాపాల కోసం తన సొంత నిధులనే వెచ్చిస్తానని ఆయన వివరించారు. ఈ క్రమంలోనే, తన తండ్రి మోహన్ బాబుతో ఉన్న గొడవలు సద్దుమణిగాయా అని మీడియా ప్రశ్నించగా... "ఆ ప్రశ్న ఎవరిని అడగాలో మీకు తెలుసు. కానీ మైక్‌తో వెళ్లకండి, వెళ్లినా హెల్మెట్ పెట్టుకోండి" అంటూ మనోజ్ సరదాగా వ్యాఖ్యానించారు.

## లులూ హైపర్‌మార్కెట్‌లో షాకింగ్ దృశ్యాలు..

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్‌లోని ప్రముఖ షాపింగ్ కేంద్రమైన లులూ హైపర్‌మార్కెట్‌లో తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఒక వినియోగదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో పరిశుభ్రత, ఆహార భద్రతా నిబంధనలకు సంబంధించి తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడటంతో అధికారులు దిగ్భ్రాంతికి గురయ్యారు. స్టోర్‌లోని వివిధ విభాగాల నుంచి పాడైన దాదాపు 150 కిలోల ఆహార ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను ఫుడ్ సేఫ్టీ కమిషనర్ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో వెల్లడించారు. తనిఖీల్లో భాగంగా అధికారులు హైపర్‌మార్కెట్‌లోని ఇన్-హౌస్ కిచెన్, రిటైల్ విభాగం, మాంసం విక్రయశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కిచెన్‌లో పరిశుభ్రత అత్యంత దారుణంగా ఉన్నట్లు గుర్తించారు. ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచిన కుళ్లిపోయిన ఆహారాన్ని కనుగొని, వెంటనే దాన్ని పారవేయించారు. అంతేగాక ప్రాంగణంలో పురుగులు, కుళ్లిన కూరగాయలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గడువు తీరడానికి దగ్గరలో ఉన్న ప్యాకేజ్డ్ ఫుడ్ ఐటమ్స్‌పై చిరిగిన, తప్పుదోవ పట్టించే లేబుల్స్ ఉన్నట్లు కనుగొన్నారు. రిటైల్ విభాగంలోనూ పలు ఉల్లంఘనలు వెలుగుచూశాయి. శనగపిండి, గోధుమపిండి, పప్పులు వంటివాటిలో పురుగులు పట్టి ఉండటాన్ని అధికారులు గమనించారు. కొన్ని ప్యాకేజ్డ్ ఫుడ్ ఐటమ్స్‌పై గడువు ముగిసిన ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులను గుర్తించారు. అనేక ఉత్పత్తులపై పోషక విలువల సమాచారం, తయారీదారుడి చిరునామా, సరైన ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ నంబర్ వంటి తప్పనిసరి వివరాలు లేకపోవడం గమనార్హం. మాంసం విక్రయించే బుచరింగ్ విభాగంలోనూ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. మాంసం వ్యర్థాలతో డ్రైనేజీలు మూసుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇది ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు కలిగించే ప్రమాదం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ తనిఖీ అనంతరం పురుగులు పట్టిన స్వీట్లు, వంట నూనెలు, పిండి, పప్పులతో సహా సుమారు 150 కిలోల ఆహార ఉత్పత్తులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కల్తీ, కృత్రిమ రంగుల వాడకం, పురుగుల కాలుష్యం వంటి అనుమానాలతో పలు ఆహార పదార్థాల నమూనాలను సేకరించి, తదుపరి విశ్లేషణ కోసం ల్యాబొరేటరీకి పంపించారు. ల్యాబ్ నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు.

## తిలక్ వర్మతో అఫైర్ అంటూ వార్తలు... ప్రకటన విడుదల చేసిన శ్రీలీల టీమ్

**నటి శ్రీలీల, క్రికెటర్ తిలక్ వర్మపై వస్తున్న పుకార్లపై స్పందన**

**డేటింగ్ వార్తలు పూర్తిగా నిరాధారమైనవి, అవాస్తవమని ప్రకటన**

**ఇద్దరూ ఇప్పటివరకు కనీసం కలుసుకోలేదని స్పష్టం చేసిన టీమ్**

**నిజానిజాలు తెలుసుకోకుండా కథనాలు ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి**




ప్రముఖ నటి శ్రీలీల, యువ క్రికెటర్ తిలక్ వర్మ మధ్య ప్రేమాయణం నడుస్తోందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి ఆమె టీమ్ ఫుల్‌స్టాప్ పెట్టింది. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అవన్నీ పూర్తిగా నిరాధారమైన, అవాస్తవ కథనాలని అధికారికంగా స్పష్టం చేసింది. ఈ మేరకు శ్రీలీల బృందం ఒక ప్రకటన విడుదల చేసింది."శ్రీలీల, తిలక్ వర్మకు సంబంధించి వ్యాప్తి చెందుతున్న పుకార్లు పూర్తిగా నిరాధారమైనవి, అసత్యమైనవి. వారిద్దరూ ఇప్పటివరకు ఒకరినొకరు కనీసం కలుసుకోలేదు, మాట్లాడుకోలేదు కూడా. ఈ ఊహాగానాల్లో ఎలాంటి వాస్తవం లేదు. వాస్తవ నిర్ధారణ లేకుండా ఇలాంటి కల్పిత కథనాలను ప్రచారం చేయవద్దని కోరుతున్నాం," అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ సోషల్ మీడియా ఖాతాలతో పాటు పాటు కొన్ని మీడియా వేదికల్లోనూ కథనాలు వెలువడిన నేపథ్యంలో శ్రీలీల టీమ్ ఈ వివరణ ఇచ్చింది. వ్యక్తిగత విషయాలపై వార్తలు రాసేటప్పుడు మీడియా, సోషల్ మీడియా యూజర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ధృవీకరించని సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని విజ్ఞప్తి చేసింది. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై తరచూ ఇలాంటి పుకార్లు రావడం సహజమే అయినప్పటికీ, ఈ ప్రచారం ఎక్కువ కావడంతో వెంటనే స్పందించి పుకార్లకు అడ్డుకట్ట వేయాలని శ్రీలీల బృందం నిర్ణయించుకుంది. ఈ అధికారిక ప్రకటనతో శ్రీలీల, తిలక్ వర్మ రిలేషన్‌షిప్‌పై వస్తున్న ఊహాగానాలకు తెరపడినట్లయింది.

## ప్రతిసారి మగాడిదే తప్పని చెప్పలేం: జయం రవికి అండగా మీరా చోప్రా

తమిళ చిత్ర పరిశ్రమలో (కోలీవుడ్) నటుడు జయం రవి విడాకుల వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారడమే కాకుండా, పరిశ్రమలోని ప్రముఖులు ఆయనకు అనుకూలంగా, వ్యతిరేకంగా చీలిపోయే పరిస్థితిని తెచ్చింది. విడాకులు మంజూరయ్యే వరకు తాను సినిమాల్లో నటించనని, తన చిత్రాలను విడుదల చేయనివ్వనని జయం రవి ప్రకటించడం, పెళ్లయిన నాటి నుంచి తాను నరకం అనుభవించానని మీడియా ముందు కన్నీరు పెట్టుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది.దీనికి తోడు, జయం రవితో లింక్ చేస్తూ ప్రచారంలోకి వచ్చిన గాయని కెనీషా.. నాటకీయంగా ఆయనతో తన అనుబంధానికి ఫుల్ స్టాప్ పెట్టేశానని ప్రకటించింది. మరోవైపు జయం రవి భార్య ఆర్తి 'నిద్రపోతున్న సింహాన్ని లేపవద్దు' అంటూ హెచ్చరించడం, ఆమెకు సీనియర్ నటి ఖుష్బూ మద్దతుగా నిలవడంతో ఈ వివాదం మరింత ముదిరింది.ఈ నేపథ్యంలో ఒకప్పటి కథానాయిక మీరా చోప్రా జయం రవికి బాసటగా నిలుస్తూ సోషల్ మీడియా వేదికగా రంగంలోకి దిగడం ఆసక్తికరంగా మారింది. జయం రవితో సౌత్ సినిమాల్లో నటించే సమయం నుంచి తనకు మంచి పరిచయం ఉందని మీరా చోప్రా గుర్తుచేసుకున్నారు. జయం రవి విడాకుల వార్తలపై స్పందిస్తూ.. "ప్రతిసారి తప్పు మగవాడిదే అని చెప్పలేం. మహిళల పక్షాన ఉన్న చట్టాలను కొందరు దుర్వినియోగం చేస్తున్న సందర్భాలను కూడా నేను చూశాను. కాబట్టి పురుషుడి వైపు ఉన్న వాదనను కూడా వినాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నాకు తెలిసినంత వరకు జయం రవి చాలా మంచి వ్యక్తి. ఆయన విషయంలో నిజం గెలుస్తుందని, న్యాయం దక్కుతుందని ఆశిస్తున్నాను" అని ఎక్స్ వేదికగా జయం రవికి పూర్తి మద్దతు ప్రకటించారు.మీరా చోప్రా సినీ నేపథ్యం: దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఎస్.జె. సూర్య దర్శకత్వంలో వచ్చిన 'అన్బే ఆరుయిరే' చిత్రంతో మీరా చోప్రా కోలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత తెలుగులో 'బంగారం', 'వాన' వంటి పలు చిత్రాల్లో నటించి మెప్పించారు. గతంలో ఒక సినిమా దర్శక, నిర్మాతలపై ఆమె చేసిన పోరాటం అప్పట్లో మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. ఆ తర్వాత దక్షిణాది చిత్రాలకు దూరమై బాలీవుడ్ (హిందీ) వైపు దృష్టి సారించిన ఆమె, ఇటీవల విడుదలైన సైలెంట్ మూవీ 'గాంధీ టాక్స్'కు నిర్మాణ భాగస్వామిగా కూడా వ్యవహరించారు.







## రామ్ చరణ్ తో తన జోడీని చిరంజీవి-శ్రీదేవి కాంబోతో పోల్చిన జాన్వీ కపూర్

**రామ్ చరణ్‌తో తన జోడీపై ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఉన్నారని చెప్పిన జాన్వీ కపూర్**

**చిరంజీవి-శ్రీదేవి హిట్ పెయిర్ వల్లే ఈ అంచనాలు ఏర్పడ్డాయని వెల్లడి**

**రామ్ చరణ్ అత్యుత్తమ వ్యక్తి అని, అతడితో పనిచేయడం అద్భుతంగా అనిపించిందని వ్యాఖ్య**

**దర్శకుడు బుచ్చిబాబు తనను ఎంతో మార్చారని, బెస్ట్ ఫ్రెండ్ అయ్యారని ప్రశంస**

**'పెద్ది' చిత్రం జూన్ 4 థియేటర్లలో విడుదల**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి నటిస్తున్న 'పెద్ది' సినిమా విడుదల కోసం ఎదురుచూస్తున్న నటి జాన్వీ కపూర్, ముంబైలో సోమవారం జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చరణ్‌తో తన జోడీపై ప్రేక్షకులు పెట్టుకున్న అంచనాల గురించి ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాన్వీ కపూర్ మాట్లాడుతూ, "మా ఇద్దరి మధ్య ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉందని నేను అర్థం చేసుకోగలను. గతంలో చిరంజీవి గారు, మా అమ్మ శ్రీదేవి ఆన్ స్క్రీన్ జోడీని ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. ఇప్పుడు మమ్మల్ని వెండితెరపై చూడాలని వారు ఆసక్తిగా ఉన్నారు. ఇంత ప్రత్యేకమైన చిత్రంలో అతడితో కలిసి పనిచేయడం ఒక అద్భుతంలా అనిపించింది. అతడు నిజంగా అత్యుత్తమ వ్యక్తి" అని తెలిపారు.చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సానాపై కూడా జాన్వీ ప్రశంసలు కురిపించారు. "మేము రెండేళ్లుగా ఈ సినిమా కోసం పనిచేస్తున్నాం. బుచ్చి గారు చూడటానికి చాలా అమాయకంగా కనిపిస్తారు, కానీ నిజానికి ఆయన అలా కాదు. ఇండియాలోనే ఆయన రౌడీయెస్ట్ డైరెక్టర్. నిజాయతీగా చెప్పాలంటే ఆయన నన్ను ఎన్నో విధాలుగా మార్చారు. నాకు బెస్ట్ ఫ్రెండ్ అయ్యారు. రోజులో ఒక్కసారైనా ఆయనకు ఫోన్ చేసి మాట్లాడాల్సిందే" అని ఆమె వివరించారు. ఈ చిత్రంలో దివ్యేందు, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'పెద్ది' చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.